# శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డిని గెలిపించండి... నంద్యాల ప్రగతికి సహకరించండి. -శిల్పా రమాదేవి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 05:
2024 సార్వత్రిక ఎన్నికల్లో నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గంలో వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డిని గెలిపించి, నంద్యాల నియోజకవర్గ ప్రగతికి సహకరించాలని ప్రజలను మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి సతీమణి శిల్పా రమాదేవి కోరారు. ఆదివారం నంద్యాల మున్సిపాలిటీలోని వెంకటేశ్వరపురంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి గురించి ప్రజలకు ఇంటింటికి వెళ్లి వివరించారు. అలాగే గత 5 సంవత్సరాల కాలంలో నంద్యాలకు ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి చేసిన పనులు, సేవాకార్యక్రమాలను తెలియజేసి ఎన్నికల కరపత్రాలను అందజేశారు. ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా శిల్పా రమాదేవి మాట్లాడుతూ... గత 5 సంవత్సరాలలో నంద్యాల నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా అధికారం చేపట్టిన శిల్పా రవి రెడ్డి అనేక అభివృద్ధి కార్యక్రమాలను కేవలం 3 సంవత్సరాల కాలంలో చేశాడని, మరోసారి అవకాశం కల్పిస్తే ఇంతకంటే అద్భుతంగా అభివృద్ధి చేసి చూపెడతాడని తెలిపారు. వెంకటేశ్వరపురం నంద్యాల మున్సిపాలిటీలో చేర్చేందుకు ఎమ్మెల్యే కృషి ఎంతో ఉందని, భవిషత్తులో మరింత అభివృద్ధి చేపట్టేందు తన వంతు కృషిచేస్తారని తెలిపారు. ప్రగతి పథంలో నంద్యాల ముందుడేందుకు ప్రతి ఒక్కరు సహకారం మద్దతు అందించాలని, ఈనెల 13వ తేది జరుగనున్న ఎన్నికల్లో వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి



శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డిలను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ వైసిపి నాయకులు వెంకటేశ్వర రెడ్డి, సుధాకర్ రెడ్డి, మనోహర్, తిక్కారెడ్డి ,మురళీధర్ రెడ్డి, సురేంద్రారెడ్డి, కాశిరెడ్డి, సుబ్బారావు మరియు గ్రామ వైసిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# వైసిపి నేతల భూకబ్జాలు, రెవిన్యూ అక్రమాలపై విచారణ జరిపిస్తాం

-నంద్యాల అభివృద్ధికి బాటలు వేస్తాం.

-12 వార్డులలో జరిగిన ప్రజాగళం సభలో నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 05:
చంద్రబాబు అంటే అసాంఘిక శక్తులకు హడల్, రాబోయే ఎన్నికల్లో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వస్తుందని నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. నంద్యాల 12వ వార్డు నందు గల మారుతి టౌన్ షిప్ , బాలాజీ కాంప్లెక్స్ నందు 12వ వార్డు కౌన్సిలర్ కండే శ్యాంసుందర్ లాల్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ , మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి, టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫాజిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో జగన్ అధికారంలోకి వచ్చాక శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని , జగన్ వచ్చాక గంజాయి, నాసిరకం మద్యం పెరిగాయని , గంజాయివల్ల ఒక తరం నాశనమైందన్నారు . లీడర్లను తయారు చేసే కర్మాగారం టిడిపి. తెలంగాణాకు ఇద్దరు సిఎంలను ఇచ్చింది టిడిపినే. అన్నగారి నుంచి, బాబు వరకు ఇదే వరవడి కొనసాగిస్తున్నారు. వైసిపిలో కూడా 30 శాతం టిడిపివారే ఉన్నారని, జిఓ 77తో పిజి ఫీ రీఎంబర్స్ మెంట్, స్కూలు ఫీ రీఎంబర్స్ మెంట్ రద్దుచేసి ఇబ్బంది పెడుతున్నారని పాత ఫీజు రీఎంబర్స్ మెంట్ తెస్తాం. బెస్ట్ ఎవైలబుల్ స్కూల్, విదేశీవిద్య తిరిగి ప్రారంభిస్తామన్నారు. అలాగే నంద్యాలను అభివృద్ధి చేసే బాధ్యత తీసుకొని నంద్యాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని మంచినీటి సమస్య , రోడ్ల సమస్య , కాలువల సమస్య పరిష్కరించి నంద్యాలను నందనవనం గా తీర్చిదిద్దుతామన్నారు . అలాగే మే 13న జరిగే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే ప్రత్యేక పోటీ చేస్తున్న నన్ను (ఎన్ఎండి ఫరూక్) , నంద్యాల ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బైరెడ్డి శబరి కి ఓట్లు వేసి వేయిపించి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజల్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఖండే ఆనంద్ గురూజీ , బింగుమళ్ళ శ్యామ్ సుందర్ గుప్త , కొట్టాల శివనాగిరెడ్డి , జహీర్ , డాక్టర్ రవి కృష్ణ , సెగు శ్రీనివాసులు, గెలవి శేఖర్ , తొమ్మంద్ర నాగరాజు , బద్రీశెట్టి రవి కుమార్ , రెంటాల మారుతి కుమార్ , నరేష్ , బలుసా అరవింద ప్రసాద్ , మేడా మురళీధర్ , కశెట్టి చంద్ర శేఖర్ , చంద్రమౌళి , జయకర్ , జాకీర్ , భాష తదితరులు పాల్గొన్నారు.

# బలిజల సంక్షేమం కోసం సహకరిస్తాం

-ఎన్ ఎండి ఫరూక్, డాక్టర్ బైరెడ్డి శబరి.

-కాపు కళ్యాణ మండపం పూర్తి చేయడానికి కృషి చేస్తాం.

-రాజకీయ పదవులలో, నామినేటెడ్ పదవులలో జనాభా ప్రాతిపదికగా బలిజలకు ప్రాధాన్యత ఇస్తాం.



ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 05:
బలిజవంశీల సంక్షేమ మరియు అభివృద్ధి కోసం కృషి చేస్తానని నంద్యాల నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎం డి ఫారుక్ అన్నారు. ఆదివారం ఉదయం స్థానిక ఎస్ఎన్ ఫంక్షన్ హాల్ లో నంద్యాల ప్రాంత బలిజ సంఘీయుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి వెదుర్ల రామచంద్రరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మాజీ మంత్రి నంద్యాల శాసనసభ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఎన్. ఎం.డి. ఫరూక్, మాజీ మంత్రి కాపు, బలిజ రాష్ట్రస్థాయి నాయకులు సి.రామచంద్రయ్య , నంద్యాల పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ బైరెడ్డి శబరి, నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ గౌడ్, రాష్ట్ర ఐఎంఏ మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, తెలుగుదేశం పార్టీ కార్యదర్శి ఎ.వి.ఆర్ ప్రసాద్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ... నంద్యాలలో తెలుగుదేశం పార్టీకి బలిజలకు ఆత్మీయ అనుబంధం ఉందని, బలిజ కళ్యాణమండపం పూర్తి చేయడానికి ప్రభుత్వం ఏర్పడ్డాక తప్పనిసరిగా సహకరిస్తామని అన్నారు. బలిజలు, కాపు సంక్షేమం కోసం కోసం తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో ప్రతి ఏటా మూడు వేల కోట్ల రూపాయల చొప్పున మొత్తం 15 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. జనాభా ప్రాతిపదికన రాజకీయ పదవులలో, నామినేటెడ్ పదవులలో బలిజలకు సముచిత స్థానం కల్పిస్తామని అన్నారు. మాజీ మంత్రి రామచంద్రయ్య మాట్లాడుతూ వైసీపీ నుండి రాజీనామా చేసి బయటకు వచ్చానని వైసిపి గ్రేటర్ రాయలసీమలో బలిజలకు ఉన్న రెండు అసెంబ్లీ సీట్లు దరిశి, చిత్తూరు సీట్లను బలిజల స్థానంలో రెడ్లకు ఇచ్చారని,
ఇదే సమయంలో తెలుగ ుదేశం, జనసేన, బిజెపి కూటమి నెల్లూరు, రాజం పేట, తిరుపతి లలో బలిజలకు స్థానం కల్పిం చారని, తెలుగుదేశం, జనసేన కూటమి మాత్రమే బలిజలకు న్యాయం చేస్తుందని, బలిజలంతా తెలుగుదేశం జనసేన బిజెపి కూటమికి మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. నంద్యాల ఎంపీ అభ్యర్థి డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ బలిజ సామాజిక వర్గానికి తగిన రాజకీయ ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని, నంద్యాల పార్లమెంట్ పరిధిలో ఉన్న బలిజ సంఘీయులు అందరూ తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. తెలుగుదేశం పార్టీ ప్రతి రైతుకు ఏటా 20 వేల ఆర్థిక సహాయం ఇస్తామని జన గళం మేనిఫెస్టోలో హామీ ఇచ్చారని తెలిపారు. వెదుర్ల రామచంద్రరావు మాట్లాడుతూ నంద్యాల బలిజ సంఘీయుల కళ్యాణమండపం నిర్మాణానికి చంద్రబాబు నాయుడు కాపు కార్పొరేషన్ నుంచి మూడు కోట్లు మంజూరు చేశారని,కళ్యాణ మండపానికి బలిజ దాతల ద్వారా మరొక మూడు కోట్లు ఖర్చు చేసామని, మిగిలిన పనులు పూర్తి చేయడానికి తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడ్డాక కాపు కార్పొరేషన్ నుంచి అదనపు నిధులు కేటాయించేలాగా ఫరూక్ , డాక్టర్ శబరి ప్రయత్నించాలని కోరారు. తనకు కాపు కార్పొరేషన్ డైరెక్టర్, డాక్టర్ రవి కృష్ణ కు నాటక అకాడమీ డైరెక్టర్ పదవులు తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిందన్నారు. ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దు చేస్తామని తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించడం హర్షనీయమని అన్నారు.
తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ జిల్లా జడ్పీ చైర్మన్ మల్లెల రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ గతంలో నంద్యాలలో మున్సిపల్ చైర్మన్ అవకాశం రెండుసార్లు కల్పించారని, ఒకసారి పాణ్యం రామయ్య గెలిచారని, మిద్దె శాంతి రాముడు ఓడిపోవడం జరిగిందని గుర్తు చేశారు. పార్టీ అధిష్టానం దృష్టికి బలిజలకు రాజకీయంగా సముచిత స్థానం కల్పించాల్సిన అవసరం తెలియజేయడం జరిగిందని అన్నారు.

# అగ్ని ప్రమాదంలో సర్వము కోల్పోయిన కుటుంబాలను ఆదుకున్న రెడ్ క్రాస్



ప్రతినిధులు. ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 05: నం ద్యాల పట్టణంలోని హరిజన పేటలో నిన్న సాయంత్రం అగ్ని ప్రమాదం జరిగి రెండు గుడిసెలు పూర్తిగా దగ్ధమై రెండు కుటుంబాలు కట్టుబట్టలతో మిగిలారు. 1వ వార్డ్ కౌన్సిలర్ నాగార్జున అగ్నిప్రమాదం జరిగిన విషయాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారికి తెలుపగా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ దస్తగిరి పర్ల , వైస్ చైర్మన్ మారుతి కుమార్ ల ఆధ్వర్యంలో ఆ రెండు కుటుంబాలకు రాష్ట్ర కమిటీ వారు పంపిన వంట సామాగ్రి (కిచెన్ కిట్స్) , హైజిన్ కిట్స్ , తాత్కాలిక నివాసం ఏర్పాటు చేసుకోవడానికి టార్పాలిన్సు మరియుకాత్యాయని సేవా సమితి వారి సహకారంతో బియ్యం,బ్యాళ్లు, నిత్యవసర వస్తువులు, బట్టలు, దుప్పట్లు,గ్యాస్ స్టవ్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ ప్రతినిధులు దస్తగిరి పర్ల మారుతి కుమార్ లు మాట్లాడుతూ.. రికార్డు తే గాని డొక్కాడని నిరుపేదలు ప్రతిరోజు కూలి పని చేసుకుని జీవనం సాగించేవారు అయితే అకస్మాత్తుగా జరిగిన అగ్ని ప్రమాదానికి సర్వం అగ్నికి ఆహుతి కావడంతో నడిరోడ్డు పైన కట్టుబట్టలతో మిగిలారు. పట్టణంలోని దాతలు వీరికి సహకారం అందించే ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.
ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా కోశాధికారి నాగేశ్వరరావు నంద్యాల మండల అధ్యక్షుడు నాగేశ్వర్ రెడ్డి రెడ్ క్రాస్ సీనియర్ నాయకులు రమేష్ రావు శ్రీనివాసులు మరియు హరిజన పేటకు సంబంధించిన యువకులు పాల్గొన్నారు

# వైకాపా నుండి టిడిపిలో చేరిన ఫరూక్ నగర్ వైసిపి నాయకులు



ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 05:
నంద్యాల టౌన్ 7 వార్డు ఫరూక్ నగర్ టిడిపి ఇంచార్జ్ సైలాబ్ ఆధ్వర్యంలో కరీముల్లా , పకీర అహ్మద్ , లతీఫ్ , మహమ్మద్ హుస్సేన్ భాష , అబ్దుల్లా , అమీ ర్, అంజాద్ లతోపాటు దాదాపు 50 వైసీపీ కుటుంబాలు చంద్రబాబు నాయుడు విడుదల చేసిన మేనిఫెస్టోలో ఉన్న సూపర్ సిక్స్ పథకాలకు ఆకర్షితులై నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ సమక్షంలో టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ఫరూక్ నగర్ కు చెందిన కరీముల్లా వారి మిత్రబృందంతో తెలుగుదేశం పార్టీలోకి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు . తెలుగుదేశం పార్టీ హయాంలో ఫరూక్ నగర్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేశామన్నారు. ఈ ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో నంద్యాలలో ఒక అభివృద్ధి పని కూడా జరగలేదన్నారు . తెలుగుదేశం పార్టీని గెలిపిస్తే నంద్యాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు . కాబట్టి మే 13న జరిగే ఎన్నికలలో నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎన్ఎండి ఫరూక్ కి, నంద్యాల ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బైరెడ్డి శబరి కి ఓట్లు వేసి వేయించి భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు . ఈ కార్యక్రమంలో నంద్యాల టిడిపి పట్టణ అధ్యక్షులు మునియార్ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి లీగల్ సెల్ నెంబర్ టిడిపిలో చేరిక



ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 05: నంద్యాల టిడిపి కార్యాలయం నందు ఆళ్లగడ్డ టిడిపి నాయకులు గంగుల పృథ్వీ రాజ్ కుమార్ రెడ్డి , ఎన్జీవోఎస్ కాలనీ కే కృష్ణమాచారి ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా లీగల్ సెల్ నెంబర్ మరియు గంగుల సమీప బంధువు గాలి అమర్నాథ్ రెడ్డి , కాంట్రాక్టర్ ఎస్ రంగయ్య మాజీ మంత్రివర్యులు నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ సమక్షంలో టిడిపిలో చేరారు. వారికి తెలుగుదేశం కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

